క్లుప్తంగా

23లోపు దరఖాస్తు చేసుకోవాలి

ఇల్లంతకుంట: మండలంలోని పలుగ్రామాల రైతులు వ్యవసాయ పరికరాల కోసం ఈనెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి సురేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదెకరాల్లోపు భూమి ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీపై, మిగతా రైతులకు 40 శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలు అందిస్తున్నట్లు చెప్పారు. బ్యాటరీస్ స్ప్రేయర్, రొటవేటర్, కల్టివేటర్, బ్రష్ కట్టర్, పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



తంగళ్లపల్లి: మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరానగర్ కాలనీలో సిబ్బంది డ్రైడే నిర్వహించారు. డ్రమ్ములు, కూలర్లు, టైర్లు, సీసాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ప్రతీఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఈవో రాజు, రాజేందర్, హెమటోలాజిస్ట్ సోనిమని, హెచ్‌వీ ప్రమీల, ఏఎన్ఎం జ్యోతి, ఆశాలు పాల్గొన్నారు.

లో వోల్టేజీ సమస్యకు చెక్



కనగర్తిలో డీటీఆర్‌ను అమర్చుతున్న సిబ్బంది

సాక్షి స్పందన

కోనరావుపేట: మండలంలోని కనగర్తి గాంధీవాడలో లోవోల్టేజీ సమస్యను సెస్ అధికారులు పరిష్కరించారు. గాంధీవాడలో 15 హెచ్‌పీ డీటీఆర్‌తో లోవోల్టేజీ సమస్య ఏర్పడుతోందని జూలై 31న సాక్షిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఏఈ దివ్య స్పందించి కనగర్తి గ్రామానికి 25 కేవీ డీటీఆర్‌ను మంజూరు చేశారు. కాగా ఆదివారం పాత డీటీఆర్‌ను తొలగించి కొత్త డీటీఆర్‌ను బిగించారు. దీంతో కాలనీలో లోవోల్టేజీ సమస్య పరిష్కరించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సన్మానం



సంపత్‌రావును సన్మానిస్తున్న క్రీడాకారులు

వేములవాడరూరల్: రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సీహెచ్. సంపత్‌రావును నూకలమర్రి క్రీడాకారులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామానికి చెందిన క్రీడాకారులు పొత్తూరి నరేశ్, గూగులోత్ తిరుపతి, సీహెచ్. కిశోర్, సీహెచ్. ప్రశాంత్, గూగులోత్ సాగర్, ఎస్.మనోజ్ కుమార్, కబడ్డీ క్రీడాకారులు సంపత్‌రావుకు ఘనంగా సన్మానించారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

వేములవాడ: వేములవాడ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రేకుర్తి కంటి దవాఖాన ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లిలో ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమున్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని చెక్కపల్లితోపాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మండలంలో యూరియా కొరత లేదు

వేములవాడరూరల్: వేములవాడ మండలంలో యూరియా కొరత లేదని వేములవాడ సింగిల్ విండో వైస్ చైర్మన్ తూం లక్ష్మీకాంతారావు, డైరెక్టర్లు ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ సొసైటీ తరఫున నూకలమర్రి, వట్టెంల, చెక్కపల్లి గ్రామాల్లోని గోదాముల్లో ఎలాంటి యూరియా కొరత లేకుండా రైతులకు అందుబాటులో ఉందన్నారు. ఎలాంటి యూరియా కొరత లేకుండా సహకరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు.

బురదమయం.. ప్రయాణం గగనం

- అధ్వానంగా దేశాయిపల్లి, విలాసాగర్ కల్వర్టుల వద్ద రోడ్డు
- ఏళ్లుగా ప్రయాణికుల ఇబ్బంది
- మరమ్మతు చేపట్టాలని విజ్ఞప్తి



దేశాయిపల్లి కల్వర్టు వద్ద బురదమయంగా రోడ్డు

బోయినపల్లి: వరదకాలువ కల్వర్టుల పరిసరాల్లో రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. మండలంలోని దేశాయిపల్లి, విలాసాగర్ గ్రామాల పరిసరాల్లో వరద కాల్వ కల్వర్టుల వద్ద రోడ్డు అధ్వానంగా మారింది. కల్వర్టు చివరలో మట్టి రోడ్లపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. బోయినపల్లి నుంచి కొదురుపాక వెళ్లే రోడ్డులో దేశాయిపల్లి వరదకాలువ కల్వర్టు పరిసరాలు, విలాసాగర్ కల్వర్టు వద్ద రెండు చోట్ల సుమారు అర కిలోమీటర్ మేర మట్టి రోడ్డు పూర్తిగా బురదమయమైంది. ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో ఏడేళ్లక్రితం రూ.10కోట్ల అంచనాలతో బోయినపల్లి నుంచి కొదురుపాక వరకు 7కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డు నిర్మించారు. ఈ రోడ్డు వేయకముందు 15ఏళ్ల క్రితం దేశాయిపల్లి పరిసరాల్లోని రోడ్డుమధ్యలో పెద్ద వరదకాలువ నిర్మించారు. ఆ సమయంలో కల్వర్టు పరిసరాల్లో అర కిలోమీటర్ సిమెంట్ రోడ్డు వేశారు. అనంతరం సిమెంట్ రోడ్డు మొత్తం లేచిపోయింది. ఏడేళ్ల క్రితం డబుల్ రోడ్డు వేసినపుడు కల్వర్టు పరిసరాల్లో బీటీ వేయక వదిలిపెట్టారు. దీంతో ఏటా వర్షాకాలంలో రోడ్డు పరిసరాలు బురదతో నిండి ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఏడాది కింద ఎమ్మెల్యే సత్యం చొరవతో మొరం పోసి చదును చేశారు.

కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలన

దేశాయిపల్లి కల్వర్టు వద్ద ఉన్న రోడ్డు బురదతో నిండి ప్రయాణం కష్టతరంగా మారిందని ఇటీవల మండలకేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు పలువురు విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే సత్యం, కలెక్టర్ క్షేత్రస్థాయిలో రోడ్డును పరిశీలించారు. రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని ప్రజలు కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు మరమ్మతుకు చర్యలు తీసుకుంటామన్నారు.

వర్షం పడితే నరకమే

బోయినపల్లి నుంచి కొదురుపాక వెళ్లే రోడ్డుపై వివిధ ప్రాంతాల నుంచి వాహనదారులు రాకపోకలు సాగిస్తారు. డబుల్ రోడ్డువేసి సుమారు ఏడేళ్లు గడుస్తున్నా కల్వర్టు పరిసరాల్లో మట్టి రోడ్డును తారు రోడ్డుగా మార్చడం లేదు. ఏటా వర్షాకాలంలో కల్వర్టు పరిసరాలు బురదతో నిండుతున్నాయి. ఈ రోడ్డుపై అధికారులు, ప్రజాప్రతినిధులు నిత్యం ప్రయాణిస్తున్నా పట్టించుకోవడం లేదు. విలాసాగర్, మర్లపేట పరిసరాల్లోని కల్వర్టు వద్ద సైతం ఇదే పరిస్థితి నెలకొంది.

వానాకాలంలో తిప్పలు



దేశాయిపల్లి వరదకాలువ కల్వర్టు పరిసరాల్లో అర కిలోమీటర్ మేర మట్టిరోడ్డు అధ్వానంగా ఉంది. కల్వర్టుకు ఇరువైపులా డబుల్ రోడ్డువేశారు. కల్వర్టు వద్ద అరకిలోమీటర్ మేర రోడ్డు వేయలేదు. వర్షాకాలంలో బురదమయం అవుతోంది. వాహనాలు అదుపు తప్పుతున్నాయి. – రాజూరి కిరణ్, రత్నంపేట

బురద రోడ్డుపై ప్రయాణం



బోయినపల్లి– కొదురుపాక రోడ్డులో దేశాయిపల్లి వరద కాల్వ వంతెన, విలాసాగర్ వరద కాలువ వద్ద రెండు చోట్ల ఏటా వర్షాకాలంలో బురద రోడ్డుపైనే ప్రయాణించాల్సి వస్తోంది. ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ అధికారులు బీటీరోడ్డు వేయాలి. – నిమ్మ శ్రీనివాసరెడ్డి, దేశాయిపల్లి

మరమ్మతు చేపట్టాలి



విలాసాగర్, దేశాయిపల్లి వరదకాల్వ పరిసరాల్లో ఏళ్ల తరబడి ప్రయాణం ప్రమాదకరంగా మారింది. కల్వర్టు పరిసరాల్లో బీటీరోడ్డు లేకపోవడంతో బురదతో రోడ్డు గుంతలమయమైంది. అధికారులు రోడ్ల మరమ్మతుకు చర్యలు తీసుకోవాలి. – అలువాల అజయ్, బోయినపల్లి

కల్వర్టు పనులు నాణ్యతతో చేపట్టాలి



కోనరావుపేటలో కల్వర్టు పనులను పరిశీలిస్తున్న నాయకులు

కోనరావుపేట: మండలకేంద్రం శివారులో నిర్మిస్తున్న కల్వర్టు పనులను నాణ్యతతో చేపట్టాలని బీజేపీ మండలాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ అన్నారు. మండలకేంద్రంలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కల్వర్టు నిర్మిస్తున్న క్రమంలో ప్రత్యామ్నాయంగా వాహనాల కోసం రహదారి నిర్మించకపోవడంతో మండలకేంద్రానికి వచ్చే పలుగ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆయన వెంట నాయకులు బైరగోని సురేశ్, తీగల రవీందర్‌గౌడ్, బడే నర్సయ్య, దుర్గం తిరుపతి, మల్లేశం, సుమన్, వేణు కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకకు హాజరు

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి చెందిన పెంజర్ల రవి–సంగీత దంపతుల కూతురు శివాని వివాహానికి ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, ఆంజనేయులు గౌడ్, పాటి దేవయ్య తదితరులు ఉన్నారు.

తెలంగాణ యువజన ప్రో కబడ్డీ పోటీలకు ఎంపిక



ప్రశాంత్

వేములవాడరూరల్: వేములవాడ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు చందనం ప్రశాంత్ తెలంగాణ యువజన ప్రో కబడ్డీ జట్టులో స్థానం దక్కించుకున్నట్లు జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు సోమినేని బాలు తెలిపారు. ఈనెల 24 నుంచి ప్రారంభంకానున్న తెలంగాణ యువ ప్రో కబడ్డీ జట్టులో స్థానం దక్కించుకునందుకు ప్రశాంత్‌ను గ్రామస్తులు అభినందించారు.

రోడ్డు మరమ్మతు చేపట్టరూ..!



సిరిసిల్ల అర్బన్ : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామమైన జగ్గారావుపల్లెలో రోడ్డు అధ్వానంగా మారింది. ఇటవల కురిసిన వర్షాలకు రోడ్డు బురదమయం కావడంతో ఈ రోడ్డు గుండా స్థానికులు, విద్యార్థులు నడిచేందుకు వీలులేకుండా ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

బతుకు‘భారం’



సిరిసిల్ల: జిల్లా కేంద్రంలోని శివనగర్‌లో ఓ ఇంటి నిర్మాణ పనుల్లో భాగంగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన వలస కార్మికుడు బరువైన ఇటుకలను వీపున మోస్తూ రెండో అంతస్తులోకి భారంగా సాగుతున్నాడు. ఒకేసారి 26 ఇటుకలను మోసుకుంటూ.. మెట్లు ఎక్కుతున్నాడు. రూ.700 కోసం ఇలా పొద్దంతా పనిచేస్తున్నాడు. వలసకార్మికుడి మెతుకువేటలో బతుకు భారంగా మారుతుంది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కూలిన ఇల్లును పరిశీలిస్తున్న పుష్పలత

ఇల్లంతకుంట: ఇటీవల కురుస్తున్న వర్షాలతో శిథిలావస్థలో ఉన్న ఇళ్లు కూలే ప్రమాదముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తీగల పుష్పలత అన్నారు. మండలంలోని తిప్పాపూర్‌లో బెజ్జంకి బాబుకు చెందిన ఇల్లు కూలిపోగా ఆదివారం ఆమె పరిశీలించారు. ప్రభుత్వ సాయం అందేలా చూస్తామని పేర్కొన్నారు. అనంతరం నిత్యావసర సరుకులు అందించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ దమ్మని లక్ష్మి, గ్రామశాఖ అధ్యక్షుడు బెజ్జంకి తిరుపతి, జైరిపోతుల కల్యాణి, లక్ష్మణ్, రమేశ్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల తిప్పలు



అల్మాస్‌పూర్‌లో యూరియా కోసం రైతుల పడిగాపులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అల్మాస్‌పూర్ ప్రాథమిక సహకార సంఘం గోదాం వద్ద ఆదివారం యూరియా కోసం రైతులు బారులుతీరారు. ఉదయమే గోదాంకు చేరుకున్న రైతులు చెప్పులు లైన్‌లో పెట్టి యూరియా బస్తాల కోసం గంటల తరబడి నిరీక్షించారు. అధికారులు రైతులకు టోకన్లు ఇచ్చారు. అయితే గోదాంకు 330 బస్తాల యూరియా రాగా.. ఐదు వందల మంది రైతులు క్యూ కట్టారు. లైన్‌లో చివరగా ఉన్న వారికి యూరియా అందకపోవడంతో వారు అసహనంతో వెనుదిరిగారు. కాగా కొంతమంది రైతులు సంఘం సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. యూరియాను అందుబాటులోకి తేవాలని వారు కోరుతున్నారు.


వేలాడుతున్న విద్యుత్ తీగలు.. నిలిచిన బస్సు సౌకర్యం



కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు

కోనరావుపేట: సెస్ అధికారుల నిర్లక్ష్యంతో అటవీ గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యానికి దూరమవుతున్నారు. కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయకపోవడంతో అవస్థలు పడుతున్నారు. మండలంలోని మర్రిమడ్లలో కోరుట్ల – ఎల్లారెడ్డిపేట రూట్‌లో నడిచే కోరుట్ల డిపో బస్సు నిలిచిపోవడంతో రెండు జిల్లాల ప్రయాణికులు, మరిమడ్లలోని ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయి నెలరోజులు గడుస్తున్నా బస్సు నడపడం లేదని గ్రామీణులు ఆరోపిస్తున్నారు. రోడ్డుకు అడ్డంగా విద్యుత్ తీగలు కిందకు వేలాడుతున్నాయని, సెస్ అధికారులు, సిబ్బందికి పలుసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సెస్ అధికారులు స్పందించి విద్యుత్ తీగలను సరిచేసి బస్సు సౌకర్యం కలిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి కొనసాగింది. సాయంత్రం 4గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	05	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర నాన్ఏసీ	04	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	03	448
పార్వతీపురం స్పెషల్	02	672
పార్వతీపురం సాధారణ	0	336

– వేములవాడ



చందుర్తి : మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వర్షం కురిసినప్పుడల్లా నీరు నిలుస్తోంది. నీటి గుంతలను పూడ్చాలని డ్రై డే కార్యక్రమంలో ప్రజలకు సూచించే వైద్యాధికారులు ఆస్పత్రి ఎదుట ఉన్న నీటి మడుగుపై ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : సురేశ్‌కుమార్
పీహెచ్‌సీ వైద్యాధికారి, చందుర్తి, సెల్: 91825 38790

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

రుద్రంగి: విద్యుత్ సమస్యల పరిష్కారానికి సెస్ అధికారులు, సిబ్బంది సహకారంతో కృషి చేస్తున్నట్లు జిల్లా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలకేంద్రంలో రైతులు, విద్యుత్ వినియోగదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించాలని స్థానిక అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. రుద్రంగిలో స్థలం కేటాయిస్తే విద్యుత్ వినియోగదారుల సేవాకేంద్రం సెస్ భవనం ఏర్పాటు చేస్తామన్నారు. రుద్రంగి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు మంచె రాజేశం, ఎర్రం నర్సయ్య, బండారి నర్సయ్య, మాడిశెట్టి కృపాల్, తదితరులున్నారు.



పెద్ద చెరువుకు జలకళ

ముస్తాబాద్: మండలకేంద్రంలో కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో పెద్ద చెరువు నిండుకుండలా మారింది. మరో ఫీట్ నీరు చేరితే అలుగు దుంకుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎగువ నుంచి వస్తున్న వరదతో పెద్ద చెరువు నిండుతుందన్నారు. అయితే పెద్ద చెరువు మత్తడి వద్ద నుంచి నీరు లీకేజవుతుందని వారు పేర్కొన్నారు. అలాగే తూం షట్టర్ ద్వారా నీటి లీకేజీని అడ్డుకోవాలని కోరుతున్నారు. పెద్ద చెరువు నిండడం ద్వారా 200 ఎకరాల ఆయకట్టుకు నీరందించవచ్చని ఇరిగేషన్ డీఈ రవికుమార్ పేర్కొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిశారు. దుమాలలోని వేంకటేశ్వరస్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకోగా గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు పునర్నిర్మాణం చేపట్టారు. ప్రహరీ, బోరు మోటారు కోసం నిధులు మంజూరుచేయాలని మంత్రికి వినతిపత్రం అందించారు. బీజేపీ మండల అధ్యక్షుడు రేపాక రాంచంద్రం, నాయకులు బుగ్గారెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్‌బాలయ్య, పాలకవర్గసభ్యులు ఉన్నారు.

వ్యాపారి నిర్వాకం.. ఎండుతున్న పంటలు

- పురుగుల మందు స్ప్రేతో ఎండుతున్న వరి పైర్లు
- 16 ఎకరాలకు పైగా నష్టం



తిమ్మాపూర్‌లో ఎండిపోతున్న వరి పంట

చందుర్తి: కలుపు నివారణ మందు స్ప్రే చేస్తే వరి పంటలు ఎండిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలకేంద్రంలోని ఎరువులు, ఫెస్టిసైడ్ వ్యాపారి వద్ద వారంరోజుల క్రితం తిమ్మాపూర్‌కు చెందిన ముగ్గురు రైతులు, మండలకేంద్రానికి చెందిన ఓ రైతు వరిపైరులో కలుపు మొక్కలు ఎక్కువగా ఉన్నాయని మందులు కొనుగోలు చేసి తీసుకెళ్లారు. నలుగురు రైతులు కలుపు మొక్కల నివారణ మందులు పిచికారీ చేసిన మూడోరోజు నుంచే వరిపైరు ఎండిపోతోంది. దీంతో వారు వ్యాపారి వద్దకు సమస్యను తెలిపారు. సుమారు 16 ఎకరాల వరిపొలాలు దెబ్బతినడంతో జరిగిన నష్టాన్ని కంపెనీ నుంచి ఇప్పిస్తామని, పరిహారం చెల్లిస్తానని, ఒప్పందపత్రం రాసిచ్చినట్లు బాధిత రైతులు చెబుతున్నారు. అయినా వ్యాపారిపై నమ్మకం లేక ఇతరులకు చెప్పడంతోనే ఈ విషయం బయటకు పొక్కింది. రైతులు డబ్బులు లేక వ్యవసాయానికి సంబంధించిన ఎరువుల బస్తాలు, ఫెస్టిసైడ్‌ను వ్యాపారుల వద్ద అప్పుపై (ఉద్దెర) తెచ్చుకుంటారు. వ్యాపారుల వద్ద మందులను ఉద్దెర తీసుకోవడంతో బిల్లులు అడుగలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు.

బిల్లులు తీసుకురావాలని తెలిపాం

తిమ్మాపూర్‌కు చెందిన ముగ్గురు రైతులు, మండలకేంద్రానికి రైతుల వరిపొలాలు ఎండిపోతున్నట్లు తమ దృష్టికి వచ్చింది. పొలానికి స్ప్రే చేసిన మందు డబ్బాలు, సంబంధిత బిల్లులను వ్యవసాయ కార్యాయానికి తీసుకురావాలని తెలిపినా తీసుకురాలేదు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.
–అనూష, వ్యవసాయాధికారిణి, చందుర్తి

కార్యవర్గం ఎన్నిక

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం రుద్రవరంలో ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొమ్మ ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా తునికి ప్రవీణ్, కోశాధికారిగా నరేశ్, కార్యవర్గ సభ్యులు రఘు, బొమ్మ మహేశ్, రాము, వెంకట స్వామి, దేవరాజు, రాములును ఎన్నుకున్నారు.